
OBULESU

CURIOUS JOURNEY

AN INDIAN MAN'S ESCAPADE AWAITS



JOIN THE ADVENTURER

RAMU VIDADALA

[ఈ కథలోని పాత్రలు కేవలం కల్పితం]

మూల్యం : ఉచితంగా మాత్రమే చదవచ్చు

రచన

విడదల రాము

కాలం

డిసెంబర్ 2025

Version 2.0

(1)
కథ మొదలు

రాము ఇంజినీరింగ్ పూర్తి చేసుకొని చెన్నయ్ లోని ఒక సాఫ్ట్ వేర్ ట్రైనింగ్ సెంటర్లో జాయిన్ అయ్యాడు. అతనికి రోజూ ల్యాబ్ కు వెళ్లి రావడానికి సౌలభ్యం కోసం ఒక వాహనం కావాలని రాము అతని తండ్రిని కోరడం జరిగింది. మధ్య తరగతి తరగతి కుటుంబం కావడంతో, రాము తండ్రి నూతన వాహనం కొనుగోలు చేయలేని పరిస్థితి.

చేసేది ఏమి లేక, రాము తండ్రి తన కుమారుని కోరిక నెరవేర్చడానికి తప్పని పరిస్థితిలో, తండ్రి రోజూ ఉయోగించే తన పాత స్కూటర్ ను తీసుకెళ్లమని చెప్పాడు.

రాము తన తండ్రి స్కూటర్ ను నడుపుకుంటూ తన గ్రామం సమీపంలో వున్న చీరాల రైల్వే స్టేషన్ కు వెళ్లడం జరిగింది. చీరాల రైల్వే స్టేషన్ లో ఉన్న పార్సిల్ కార్యాలయంలో తన స్కూటర్ ను చీరాల నుంచి చెన్నయ్ కు ట్రాన్స్ పోర్టు చేయడానికి బుక్ చేశాడు.

బొకారో స్టీల్ సిటీ నుంచి చెన్నై వరకు రోజూ ప్రయాణించే రైలు చీరాల రైల్వే స్టేషన్ లో కొంత సమయం ఆగుతుంది. ఈ బొకారో ఎక్సప్రెస్ రైలులో ఉన్న పార్సిల్ బోగి లోకి స్కూటర్ ఎక్కించి చీరాల రైల్వే అధికారులు చెన్నయ్ కు పంపారు.

(2)
భరణి

దొంగతనానికీ, సంధ్యావందనానికి చాలా సంబంధం ఉంది. భరణి కి కక్కుర్తి అనేది ఎక్కువ, పట్టపగలే దొంగతనం చేసే అలవాటు. దొంగ-రూపం ఫలానా అని లేకపోవడం సృష్టిలో లోపం. భరణి ఒక కరుడు గట్టిన గజదొంగ.

(3)
ఓబులేసు

'వేదభూమి', 'పుణ్యభూమి' అని ప్రశంసించ బడ్డ మన భారతావనిలో నేటి కొందరు 'చిన్నారి బాలల దీనగాధలు' వింటుంటే, ప్రతి ఒక్కరి గుండె ద్రవించక మానదు. తల్లి తండ్రుల నిర్లక్షానికి కోపాలకు గురయ్యే ఎందరో చిన్నారి బాలురు, గాయబడ్డ హృదయాలతో ఇళ్లలోంచి పారిపోతారు.

ఫుట్ పాత్ ల మీద, ప్లాట్ ఫారమ్ ల పై గడపడం ప్రారంభిస్తారు, కొందరు హెటళ్లలో, కొందరు క్రూరులైన వ్యక్తులు ఇటువంటి చిన్నారులనే తమ జీవనాధారంగా చేసుకోవడం జరుగుతుంది. పసి వాళ్ళ చేత బిక్షాటన చేయించడం, దొంగతనాలు చేయించడం జరుగుతుంది.

నల్లమల అడవుల్లో గిరిజన జాతికి చెందిన ఓబులేసు తల్లి తండ్రులతో గొడవపడి, నూనూగు మీసాల ప్రాయంలోనే ఇంటి నుంచి పారిపోయాడు, అతను ఎక్కడికి వెళుతున్నాడో అతనికే తెలియదు. చీకటి పడడంతో, చీరాల రైల్వే స్టేషన్ చేరుకున్నాడు ఓబులేసు.

ఎదురుగుండా బల్లమీద చాలా మంది కూర్చున్నారు! ఒక్కరూ ఓబులేసుకు తెలిసిన వాళ్ళు లేరు. ఆ సమయంలో తన వంక చూసిన వాడు బంధువు! పలకరించిన వాడు పరమాత్ముడు.



చీకటి పడటంతో ఆ రోజు రాత్రి చీరాల రైల్వే స్టేషన్ లో నిద్రపోతున్న సమయంలో, వస్తున్న రైలు శబ్దం విని బొకారో ఎక్సప్రెస్ రైలు ఎక్కాడు. చెమటతో తడిసిన చొక్కా వీపుకు అంటుకు పోయింది. రైలు బండి చర్రున ముందుకు దూసుకొని పోతుంది. చల్లని గాలి జివ్వున లోనికి వచ్చి చక్కలి గింతలు పెడుతుంది.

ఒంటరిగా వున్న ఓబులేసు, అదే రైలులో ప్రయాణిస్తున్న దొంగ అయిన భరణి గమనించాడు. ఓబులేసు కు సంబందించిన వివరాలను తెలుసుకోవాలని భరణి ప్రయత్నించాడు. తన దగ్గర వున్న బిర్యానీ ప్యాకెట్ ను భరణి ఓబులేసు కు ఇచ్చాడు. ఆకలితో వున్న ఓబులేసు త్వర త్వరగా బిర్యానీ తిన్నాడు కానీ ఓబులేసు తన పేరు తప్ప తన వ్యక్తి గత సమాచారం భరణికి చెప్పడం ఇష్టం లేక చెప్పలేదు.

ఓబులేసు ను తన కపట మాటలతో ఉచ్చులోకి దించాడు భరణి. తను చేసే దొంగతనాలలో ఉపయోగించు కోవాలని నిర్ణయం తీసుకొన్నాడు, ఓబులేసు వైపు చూసి భరణి నాతో వస్తావా అని అడిగాడు. సరే అని ఓబులేసు తల వూపాడు. వాళ్ళు ప్రయాణిస్తున్న రైలు ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు సరిహద్దు గ్రామంలోని చిన్న రైల్యే స్టేషన్ లో ఆగింది. స్టేషన్ కు ఒక వైపున దూరంగా చిన్న ఊరు. కాంతులతో కన్నుల పండుగగా ఉంది.

భరణితో కలసి ఓబులేసు రైలు దిగారు. ఇద్దరూ కలసి దొంగతనానికి అంకురార్పణ చేశారు.

అదే రైలులో వున్న పక్క రైలు గూడ్స్ భోగి తలుపు తెరచి చూడడంతో, దొంగిలించడానికి వీలుగా స్కూటర్ అందుబాటులో వుంది. కను చూపు మేరా ఎవ్వరూ లేకపోవడంతో, కటిక చీకటిలో ఇదే అదనుగా భావించి ఆ స్కూటర్ ను రైలు భోగీ నుంచి దించడానికి ఇరువురు కను సైగలతో నిర్ణయం తీసుకున్నారు.

స్కూటర్ ను భరణి వాయు వేగంతో ఓబులేసు సహాయంతో ఇద్దరూ కలసి దింపి రైలులో దొంగతనానికి నాంది పలికారు.

ఆ స్కూటర్ ను నడుపుకుంటూ పోతుంటే తమిళనాడు బోర్డర్ గ్రామం వచ్చింది. ఆ గ్రామం ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు జాతీయ రహదారి మీద ఉంది.

(4)

భయపడి భరణి పరార్

వీరు రోడ్డు పక్కన స్కూటర్ ను ఆపి, ఇద్దరూ కలసి రోడ్డు ప్రక్కన వున్న టీ స్టాల్ లో టీ తాగుతున్నారు. అదే సమయంలో అటుగా వెళుతున్న తమిళనాడు పోలీసులు వారి వాహనాన్ని స్లో చేసి వీరు ఇద్దరూ ఉన్న టీ స్టాల్ వైపు చూడటంతో, పోలీసులు వీళ్ళ కోసం వచ్చారేమో అని భయపడి భరణి పరుగెత్తాడు.

భరణి పరుగెత్తడంతో పోలీసులకు అనుమానం బలపడింది. వెంటనే పోలీసులు వెంబడించడంతో భరణి తప్పించుకొని పారిపోయాడు. తమిళనాడు పోలీసులు కాలాంతకులు. ఓబులేసు పారి పోకుండా గజ గాజా వణుకుతూ అక్కడే ఉండడంతో పోలీసులు ఓబులేసు తో పాటు స్కూటర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఓబులేసు చేతులు పైకి ఎత్తించి, పోలీసులు ఒళ్ళంతా సోదా చేశారు.

పారిపోయిన భరణి గురించి, అతని పేరు, ఊరు లాంటి వివరాలు చెప్పమని ఓబులేసు ను తమిళనాడు పోలీసులు కోటింగ్ ఇచ్చారు. ఆ కొట్టటం కూడా బహు అమానుషంగా, మర్మస్థానంలో కొట్టారు. మన భాష, మన లోకం కాదు. తమిళనాడు పోలీసుల వేష భాషలు, పరిసరాలు, వాతావరణం అంతా క్రొత్త క్రొత్తగా బిన్నంగా ఉన్నవి.

భరణి రైలులోనే పరిచయం అయ్యాడు అన్న విషయం ఎన్ని సార్లు చెప్పినా తమిళనాడు పోలీసులు వినడం లేదు. పాలిపోయిన, కాంతి హీనంగా వున్న ఓబులేసు లోని రెండు నల్లటి కళ్ళు ఎర్రబడి వున్నాయి. కమిలి నల్లబడి వున్న అతని రెండు పెదిమలు భయం వల్ల విడిపడ్డాయి.

(5)

నెల్లూరుకు తరలించిన పోలీసులు

స్కూటర్ నెంబర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినది కావడంతో తమిళనాడు పోలీసులు, అదుపులోకి తీసుకున్న ఓబులేసు ను మరియు స్కూటర్ ను ఆంధ్రప్రదేశ్ కు చెందిన బోర్డర్ పోలీసులకు అందజేయడం జరిగింది. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ బోర్డర్ పోలీసులు నెల్లూరు టూ టౌన్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఆ మరునాడు నెల్లూరు పోలీసులు ఓబులేసు ను నెల్లూరు కోర్టులో గౌరవ న్యాయమూర్తి ముందు హాజరు పరచడం జరిగింది.

చూడటానికి ఓబులేసు వయస్సులో మైనారిటీ తీరని వ్యక్తి గా కనిపిస్తుంటాడు. అదే అనుమానం గౌరవ న్యాయమూర్తి గారికి కూడా అనిపించడంతో, పోలీసులను ఓబులేసు పుట్టిన తేదీ ధ్రువ పత్రం తీసుకొని, మేజరు అయితే ఇక్కడకి తీసుకురండి, మైనర్ అయితే తిరుపతిలో వున్న బాలల కోర్టులో హాజరు

పరచమని ఆదేశించడం జరిగింది. పోలీసు అధికారులు ఓబులేసు ను తిరిగి నెల్లూరు టూ టౌన్ పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చారు.

ఓబులేసు ఇచ్చిన సమాచారంతో, నెల్లూరు పోలీసులు నల్లమల అడవుల్లోని నాలుగు గ్రామాల్లోని రెవిన్యూ అధికారులను సంప్రదించారు. ఎక్కడా కూడా ఓబులేసు కు సంబందించిన అధికార రికార్డులు కనిపించలేదు. ఏ ప్రభుత్వ అధికారి కూడా ఓబులేసు కు సంబందించిన పుట్టిన రోజ సర్టిఫికెట్ ఇవ్వడానికి ఇష్టపడలేదు. పోలీసులు ఏమి చేయాలో అర్థం కాక తలలు పట్టుకున్నారు..

కోర్టులో ఓబులేసును ప్రవేశ పెట్టే వరకు, ఓబులేసు పారిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత నెల్లూరు టూ టౌన్ పోలీసుల మీద ఉంది. ప్రతి రోజ ఓబులేసు ను రాత్రికి స్టేషన్ కటకటాల లోపల ఉంచేవారు. పారి పోకుండా పగలు స్టేషన్ బయట ప్రాంగణంలో ఉన్న చెట్టుకు గొలుసుతో కట్టి ఉంచేవారు. చెట్ల నీడలు అటు ఇటూ జరుగుతూ కదులుతుంటే ఎండ నీడలు ఓబులేసు మీద ఆటలాడేవి.

కాలం గడిచే కొద్ది పోలీసు అధికారులకు తరచుగా బదిలీలు రావడం ఓబులేసు కు సొంత ఇల్లు లేకపోవడం, పోలీసు స్టేషన్ నుంచి పారి పోయే అవకాశం ఉన్నా పారిపోవడానికి ఎలాంటి ప్రయత్నం చేయకపోవడంతో, పోలీసులు కూడా అతని మీద కఠినంగా వ్యవహరించడం మానేశారు.

ఓబులేసు తరుపున న్యాయ సహాయం అందించే వారు ఎవ్వరూ లేరు.

నెమ్మదిగా ఓబులేసు కు స్టేషన్ లో పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చారు పోలీసు అధికారులు. సమయం దొరికినప్పుడల్లా ఓబులేసు తనను పోలీసులకు పట్టించిన స్కూటర్ ను శుభ్రం చేస్తుండేవాడు. దానిని బూతులు తిడుతుండే వాడు. ఏమి చేయని తప్పుకు ఈ స్కూటర్ వలన స్టేషన్ లోపల విష కౌగిలిలో మగ్గి పోవాల్సి వచ్చిందని బాధపడుతుండే వాడు. ఎంతో భారంగా, నిస్సారంగా రోజులు గడుస్తుండేవి.

(6)
ఓబులేసులో మంచి గుణం

స్టేషన్ ప్రాంగణం లో వున్న పక్షులకు నూకలు చల్లుతూ ఉండేవాడు. ఒకరోజ పోలీసు స్టేషన్ కు వచ్చిన ఒక ధనవంతుడు కొడుకు బబుల్ గమ్ తింటూ వచ్చి స్టేషన్ ప్రాంగణంలో ఊసాడు. ఒక పామురము ఆ బబుల్ గమ్ తినింది. పక్షి నోరులో బబుల్ గమ్ అతుక్కొని నోరు తెరవలేని పరిస్థితిలో తిండి లేక ఆ ఓబులేసుకు అలవాటు అయిన ఆ పక్షి స్టేషన్ ప్రాంగణంలో పడింది. ఆ పక్షిని పట్టుకొని దాని నోటిలో ఉన్న బబుల్ గేమ్ ని తీసి బోనులో పెట్టి, ఆహారం అందించి బ్రతికించాడు.

(7)
కథానాయక [మీనా]

మీనా ది గుడ్డి ప్రేమ. మనిషి ఆకర్షణీయంగా వుంటుంది. అంతే కాకుండా తన అందాన్ని ఇనుమడింప చేసే మంచి గుణం వుంది. బిఎస్సీ ఫస్టియరు చదువుతుంది. స్టేషన్ SI ఇంటి ప్రాంగణంలో వున్న చెట్లను ఓబులేసు చూసుకుంటుండేవాడు.

ఒక ఆదివారం మధ్యాహ్నం భోజన సమయంలో మీనా ఓబులేసు గురించి ఆమె నాన్న అయిన SI ను అడగడం జరిగింది. ఓబులేసు గురించి పూర్తి వివరాలు SI తన కుటుంబానికి వివరించాడు. ఓబులేసు కధ విన్న SI కుటుంబానికి ఓబులేసు మీద జాలి మొదలయ్యింది.

ఇన్సపెక్టర్ కూతురు మీనా రోజూ స్టేషన్ పక్కనే ఉన్న వారి పోలీసు క్వార్టర్ బెడ్ రూం కిటికీ లోనుంచి చూసి ముచ్చట పడుతుండేది. ఓబులేసు కు పోలీసు ఇన్సపెక్టర్ అధికారి కూతురు మీనా మధ్య ప్రేమ చిగురించింది.

తెలిసి తెలియని వయస్సులో చేసిన తప్పుకు శిక్ష అనుభవిస్తున్నందుకు ఆమె చిన్న మనస్సు చలించి పోయింది.

(8)
సున్నం శీను

సున్నం శీను ఆకారాన్ని చూస్తే ఎవరయినా భయపడాల్సిందే. ఆరడుగుల పొడవు, బాన పొట్ట, జలపాల జుత్తు, నిమ్మకాయలు నిలబెట్టేంత ఒంపులు తిరిగిన గుబురు మీసాలు, మెళ్ళో తాయిత్తు కట్టిన నల్లతాడు, రెండు కాళ్లకు వెండి కడియాలు, చేతిలో కర్రతో నిత్యం కనిపిస్తాడు. సున్నం శీను ఆకారానికి మీసాలు అదనపు ఆకర్షణ. ఎప్పుడూ అగ్గిమీద గుగ్గిలమవుతుంటాడు.

పల్నాడుకు చెందిన సున్నపు రాయి మైనింగ్ డాన్ సున్నం శీను. సున్నం శీను నల్లమల అడవులలో అక్రమ సున్నం మైనింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేస్తుంటాడు. సున్నం శీను నల్లమల అడవుల్లో కొండలను కర్పూరంలా కరిగించేసాడు. భారీ యంత్రాలతో రాత్రి పగలు తేడా లేకుండా కొండలను కరిగించి వేలాది కోట్ల రూపాయలు ఆర్జించాడు.

1. సున్నం శీను నిత్యం పల్నాడులో సున్నం లారీలలో క్షణం తీరిక లేకుండా బిజీగా ఉంటాడు. ఆతని ఆధ్వర్యంలో 400 పైగా సున్నం బట్టీలు ఉన్నాయి. ఇక్కడ మైనింగ్ చేసిన సున్నం విదేశాలకు ఎగుమతి చేస్తుంటాడు సున్నం శీను.

2. సున్నం ఎగుమతి ద్వారా వచ్చిన సంపాదనతో ఆకాశమే హద్దుగా అపర కుబేరుడిగా మారిపోయాడు.

సున్నం శీను తన అనుచరులకు ఒక పని చేసుకురమ్మని పురమాయించాడు. పోలీసులకు రౌడీల మీద అనుమానం రావడంతో, పోలీసులు రౌడీలను వెంబడిస్తున్నారు. రౌడీలు ప్రయాణించే చీరాల పట్టణంలోని రోడ్డులో రైలు గేటు పడటంతో రౌడీలు రైల్వే స్టేషన్ వైపు రైలు పట్టాల మీద పరుగులు తీశారు.



చీరాల రైల్వే స్టేషన్ లో రౌడీలను వెదుకుతూ స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆగి వున్న రైలులో ఎక్కారు. భయంతో రౌడీలు అదే రైలులో మరో భోగి నుంచి దిగారు. ఆ సమయంలో అక్కడ చెన్నయ్ కు ట్రాన్స్ పోర్ట్ చేయడానికి సిద్ధముగా వున్న రాము కు చెందిన స్కూటర్ రైలు ఎక్కించడానికి రైల్వే అధికారులు సిద్ధం చేశారు.

రౌడీలు వెను వెంటనే రాముకు చెందిన స్కూటర్ ఆయిల్ ట్యాంకు ఓపెన్ చేసి దానిలో ఒక పాకెట్ వేసి మూత బిగించాడు. ఆ తరువాత రౌడీలు అదే రైలులో మద్రాసు వెళ్లారు, పోలీసులు రౌడీల కోసం ప్రతి భోగీ సోదా చేసుకుంటూ వెళ్లారు. కానీ రౌడీలు తప్పించుకున్నారు.

ఈ బొకారో ఎక్సప్రెస్ రాత్రి రైలు కావడంతో, చెన్నై లో రైలు ఆగిన తరువాత స్కూటర్ లో దాచిన వస్తువును తిరిగి స్వాధీన పరుచుకోవాలనేది రౌడీల ఆలోచన.

కానీ ఈ రైలు లో వున్న స్కూటర్ ను భరణి, ఓబులేసు సహాయంతో రైలు నుంచి దొంగతనం చేసేశారు. మద్రాసులో రైలు దిగిన రౌడీలు స్కూటర్ ట్రాన్స్ పోర్టు బోగీలో లేకపోవడంతో కంగుతిన్నారు. రౌడీలు మద్రాస్ రైల్వే స్టేషన్ మొత్తం వెదికారు.

అదే సమయంలో రాము కూడా మద్రాసు రైల్వే స్టేషన్ లో స్కూటర్ ను వెతకడం గమనించారు రౌడీలు. స్కూటర్ బుకింగ్ రసీదు తీసుకొని అధికారులతో రాము వాదించడం గమనించారు రౌడీలు. రౌడీలకు అర్ధం అయ్యింది స్కూటర్ రాము కు చెందినది అని. కానీ చీరాలలో రైలు ఎక్కించిన స్కూటర్ మధ్యలో మాయ మయ్యింది అనే నిర్ణయానికి వచ్చారు.

రౌడీలు రాము తో పరిచయం ఏర్పరుచుకొని, రాము స్కూటర్ పోయినందుకు సంఘీభావం తెలిపి. రాము తో స్నేహం పెంచుకొని స్కూటర్ గురించి వాకబు తీస్తుండేవారు. రాము సమస్యను అర్ధం చేసుకున్న సున్నం శీను మనుషులు, రాముని మచ్చిక చేసుకోవడానికి వారే ఒక స్కూటర్ కొనిచ్చి రోజూ రాముతో మాట్లాడుతుండే వారు.

(9)
స్కూటర్ దొరికింది

ఒక రోజు పోలీసు అధికారులు స్కూటర్ రిజిస్ట్రేషన్ నెంబర్ అనుసరించి చీరాల పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్కూటర్ యజమాని అయిన రాము తండ్రిని పోలీసు అధికారులు పిలిచి నెల్లూరు టూ టౌన్ పోలీసు స్టేషన్ లో ఉంది. అక్కడికి వెళ్లి స్కూటర్ ను తీసుకోమని చెప్పారు. ఈ సమాచారం అందుకున్న రాము నెల్లూరు పోలీసు స్టేషన్ కు వెళ్ళాడు. ఈ విషయం రౌడీలకు కూడా చెప్పాడు, రౌడీలు కూడా రాము తో కలసి నెల్లూరు వచ్చారు. కానీ రౌడీలు స్టేషన్ లోపలకు వెళ్ళడానికి భయపడి , పోలీసు స్టేషన్ బయటే ఉన్నారు.

పోలీసుల ద్వారా పూర్తిగా విషయం మరియు ఓబులేసు గురించి తెలుసుకున్న రాము మద్రాసు తిరిగి వచ్చి రైల్వే వాళ్లకు నెల్లూరు లో స్కూటర్ ఉన్న సంగతిని లిఖిత పూర్వకంగా తెలియజేసాడు.రాము ద్వారా పిర్యాదు అందుకున్న రైల్వే పోలీసులు విచారణ మొదలు పెట్టారు.

(10)
నెల్లూరులో రౌడీలు

సున్నం శీను అనుచరులు మకాం మద్రాసు నుంచి నెల్లూరు టూ టౌన్ పోలీసు స్టేషన్ సమీపంలోకి మార్చారు. పోలీసు స్టేషన్ లో వున్న స్కూటర్ ను దొంగిలించడం లేదా స్టేషన్ ప్రాంగణంలోకి వెళ్లి స్కూటర్ ట్యాంకు తెరిచి కవర్ ను స్వాధీనం చేసుకోవడం కోసం రక రకాలుగా సున్నం శీను పధకాలు రచించాడు. కానీ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో కెమెరాలు ఉండడంతో వాళ్లకు ఏమి చేయాలో అర్థం కావడం లేదు.

(11)
నక్సలైట్లు

ఒక రోజు నక్సలైట్లను పోలీసులు పట్టుకొని నెల్లూరు పోలీసు స్టేషన్ లో ఉంచారు. వాళ్ళతో ఓబులేసు పరిచయం పెంచుకున్నాడు, ఆ సమయంలో నక్సలైట్లు ఒక వారం సమయంలో నల్లమల అడవుల్లో జరగబోయే ప్లీనరీ సమావేశం గురించి నక్సలైట్లు చర్చించుకుంటుండగా ఓబులేసు విన్నాడు.

(12)
కధ మలుపు

ఎన్నాళ్ళు ఈ పోలీసు స్టేషన్ లోనే ఉండాలి, ఒక వేళ నేను ఇక్కడ నుంచి తప్పించుకున్నా ఎలాగయినా పోలీసులు పట్టుకుంటారు, జీవితాంతం భయం భయంగా బ్రతకాలి. ఇలాంటివి ఓబులేసు రోజూ పోలీసు స్టేషన్ లో చూస్తూనే వున్నాడు. ఎదో ఒకటి చేయాలి అని ఓబులేసు నిర్ణయం తీసుకున్నాడు.

బ్రతకడానికి సమాజంలో నాకు సమాన అవకాశాలు కావాలి. ఎన్నాళ్ళు అయినా నాకు అది దక్కడం లేదు, అందుకే జీవితం నాకందిస్తున్న అనుభవాల జ్వాలల్లో, అగ్రహాల మంటల్లో పడి మిడతల్లా చావడానికి కూడా సిద్ధపడాలి మరి.... ధ్వంసం చేసే హక్కు నీకెక్కడిది అనుకుంటున్నారా?! నేను ఈ స్టేషన్ లో అనుభవించిన నరకమే ఈ హక్కును కూడా నాకే ఇచ్చింది.

నక్సలైట్లకు పోలీసులకు మధ్య పోరు పెట్టి తప్పించుకుందాం అనుకున్నాడు ఓబులేసు. పోలీసులను నల్లమడ అడవుల్లో జరుగుతున్న ప్లీనరీ సమావేశం దగ్గరికి తీసుకెళితే, వాళ్ళు ఒకరి నొకరు కాల్చుకుంటారు. పనిలో పనిగా ఓబులేసు తప్పిచుకోవాలి అనేది ఓబులేసు పథకం. ఇన్నాళ్లు కటకటాల్లో కరిగిపోయిన నా విలువైన జీవితాన్ని ఈ చట్టాలు, న్యాయస్థానాలు నాకు తిరిగి ఇప్పించగలవా?

(13)
పోలీసులు నల్లమల అడవులకు ప్రయాణం

పిరికిగా వొదిగి ఉన్నంత కాలం సమస్యలు తీరవు సరికదా కనీసం బ్రతికే అవకాశం కూడా మిగలదని ఓబులేసు ఆలోచించి కుట్ర కోణం అమలు పరిచాడు.

ఒక రోజు ఓబులేసు SI తో చెబుతూ, సార్ నేను పుట్టిన ప్రదేశం నక్సలైట్ల లో ఒకరి ద్వారా తెలుసుకున్నాను, అది నల్లమల అడవులలో ఉంది, నేను చదువుకున్న స్కూల్ నాకు తెలుసు, నన్ను మీతో నల్లమల అడవులలో వున్న మా గ్రామానికి తీసుకెళ్లండి. నేను హెడ్ మాస్టారును వేడుకొని పుట్టిన రోజ



సర్టిఫికెట్ తీసుకుంటాను. నేను ఈ స్టేషన్ నుంచి వెళ్లిపోవచ్చు నాకు సహకరించండి అని స్టేషన్ ఇన్స్పెక్టర్ ను వేడుకున్నాడు ఓబులేసు.

ఇది విన్న స్టేషన్ ఇన్స్పెక్టర్ కి మనస్సులో ఆనందం వేసింది. స్టేషన్ ఇన్స్పెక్టర్ కి ఓబులేసు మీద అనుమానం ఉంది. ఓబులేసు ఇన్స్పెక్టర్ కూతురు అయిన మీనాకు లైన్ వేస్తున్నాడు అనేది ఆయనకు మొదటి నుంచి అనుమానం. ఎందుకంటే తరచుగా ఇన్స్పెక్టర్ కూతురు మీనా ఓబులేసు గురించి వాకబు చేస్తుండేది. ఇదే అదనుగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఓబులేసును నల్లమల అడవుల్లో కాల్చి నక్సలైట్ల పేరు మీద తోసేయవచ్చు అనేది ఇన్స్పెక్టర్ ఆలోచన.

మామూలుగా ఇలాంటి సందర్భాలలో ఇద్దరు ఎస్కార్టు పోలీసులు ఓబులేసును తీసుకొని నల్లమల అడవుల్లోని ఓబులేసు గ్రామానికి RTC బస్సులో వెళ్ళాలి. కానీ పోలీసు ఇన్స్పెక్టర్ కి కిరాతక మైన ఆలోచన ఉంది కాబట్టి, పోలీసు జీపులో ఇన్స్పెక్టర్ అనుకూలమైన ఇద్దరు ఎస్కార్ట్ పోలీసులతో నల్లమల అడవులకు వేకువ జామునే బయలు దేరి వెళ్లారు.

పేరుకే SI జీపులో కూర్చున్నాడు కాని అతని ఆలోచనలు మాత్రం జీపులో లేవు. ఓబులేసు ను ఎలా అంతమొందించాలనే ఆలోచనలో వున్నాడు.

(14)
పోలీసు స్టేషన్ లో రౌడీలు

ఇదే అదునుగా పోలీసు జీప్ ఓబులేసు ను తీసుకొని నెల్లూరు పోలీసు స్టేషన్ నుంచి బయటకు పోయిన వెంటనే, కొన్ని నిమిషాలకు కరెంటు పోవడంతో సున్నం శీను అనుచరుడైన ఒక రౌడీ మారు వేషంతో స్టేషన్ ప్రాంగణంలోకి వెళ్లి స్కూటర్ ట్యాంక్ తెరిచి ప్యాకెట్ కోసం వెదికాడు. ఎంత వెదికినా ఆ ప్యాకెట్ కనిపించలేదు. కంగు తిన్న రౌడీలు, ప్యాకెట్ ఓబులేసు తీసివుంటాడేమో అని అనుమానం కలిగింది. ఓబులేసు పోలీసులతో తిరిగి మరలా స్టేషన్ కు వస్తే వాడిని పట్టుకోవడం కష్టం అనే ఉద్దేశంతో, రౌడీలు కూడా నల్లమల అడవులకు పయనమయ్యారు.

(15)
నల్లమల అడవులు

ఓబులేసు నల్లమల అడవుల్లో పోలీసులను నక్సలైట్లు ప్లీనరీ జరుపుకొనే పరిసర ప్రాంతాలకు తీసుకెళ్లాడు. కారు దిగి కొంత దూరం నడవాల్సి రావడంతో, మార్గ మధ్యంలో పోలీసులు అలసి పోయారు. గిరిజన జాతికి చెందిన ఓబులేసు కు నోటి ద్వారా ఈల వేయడం బాగా వచ్చు, ఓబులేసు చిన్నప్పుడే గిరిజనులు వివిధ రకాల సమస్యలు వచ్చినప్పుడు వాడే ఈలలు వేయడంలో చాలా అనుభవం ఉంది.

పోలీసులు అలసిపోయిన సంగతి బాగా గమనించిన తరువాత, ఓబులేసు నల్లమల అడవుల్లో ఈల వేయడం మొదలు పెట్టాడు.

(16)
నక్సలైట్లు పోలీసుల మధ్య కాల్పులు

పోలీసులు నక్సలైట్ల కోసం నల్లమల అడవులకు వచ్చారు అని నక్సలైట్లకు అనుమానం కలిగింది. నక్సలైట్లు అలెర్ట్ అయ్యి పోలీసుల మీద కాల్పులు జరపడం మొదలు పెట్టారు. పోలీసులు నక్సలైట్ల మీద తిరిగి కాల్పులు జరపడం జరుగుతుంది. తుపాకి గుళ్ళ మోత... ఢాం , ఢాం... కేకలు.. అరుపులు ..

అదే సమయంలో ఓబులేసు చేతులకు పోలీసు సంకెళ్ళు ఉన్నాయి. సంకెళ్ళు విప్పమని ఓబులేసు వేడుకున్నాడు, సంకెళ్ళు తీస్తే ఓబులేసు పారిపోవడానికి ప్రయత్నించ వచ్చు. అదే అదునుగా ఓబులేసును కాల్చి చంపవచ్చు అని పోలీసు ఇన్సపెక్టర్ పథకం వేశాడు. ఆ పథకంలో భాగంగా పోలీసు ఇన్సపెక్టర్ ఓబులేసు సంకెళ్లను తీసేశాడు. అదే సమయంలో ఎలాంటి శబ్దం చేయకుండా నక్సలైట్లు పోలీసుల చుట్టుముట్టారు. పోలీసులను మరియు ఓబులేసును కూడా నక్సలైట్లు అదుపులోకి తీసుకున్నారు.

పోలీసులను నక్సలైట్లు నల్లమల అడవుల్లో పట్టుకున్న సంగతి రాష్ట్రమంతా సంచలనంగా మారింది. అన్నీ TV చానళ్ళు ఈ వార్తలను ప్రచారం చేస్తున్నాయి. పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు.

ఇన్సపెక్టర్ కూతురుకు అయిన మీనాకు, ఆమె నాన్నను నక్సలైట్లు కిడ్నాప్ చేశారు అనే విషయాన్ని తన ప్రియుడు అయిన ఓబులేసుకు చెప్పడానికి త్వరితగతిన తన ఇంటి ప్రక్కనే వున్న పోలీసు స్టేషన్ లోపలికి వచ్చింది. అప్పటికే పోలీసు ఉన్నతాధికారులు స్టేషన్ కు రావడం, భారీ స్థాయిలో లైవ్ టెలికాస్ట్ చేసే పెద్ద పెద్ద TV చానళ్ళు రావడం చక చకా జరిగిపోయింది.

(17)
కంగుతిన్న మీనా

ఓబులేసు కూడా వాళ్ళ నాన్నతో నల్లమల అడవులకు వెళ్లినట్టు, ఓబులేసు ను కూడా నక్సలైట్లు కిడ్నాప్ చేసినట్టు ఆ స్టేషన్ లో పని చేసే ఒక కానిస్టేబుల్ మీనాకు చెప్పాడు. తన ప్రియుడు కూడా కిడ్నాప్ అయ్యాడు అన్న సంగతి తెలుసుకొని కంగుతిన్నది మీనా. ఆమె కళ్ళలో ముందు ఆశ్చర్యం, ఆ వెనుక దిగులు కనబడ్డాయి. కన్నీరు తెరలు తెరలుగా కళ్ళను కమ్మివేస్తుంది. హృదయం రోదిస్తున్నది. మెదడు స్తంభిస్తుంది. దుఃఖావేశంలో చేతులాడడంలేదు.

పోలీసు స్టేషన్ సమీపంలో వున్న TV ఛానళ్ల వారు, మీనా ను సమీపించి జరిగిన సంఘటన మీద స్పదించమన్నారు. మీనా ఆమె నాన్న గురించి చెబుతూ ఓబులేసు పేరు ఎత్తి, ఓబులేసు గురించి ఎక్కువ మాట్లాడటం మొదలెట్టింది. ఓబులేసు ఎంత మంచి వాడో అని పొగుడుతూ ఆమె నాన్నను నక్సలైట్లు



పట్టుకున్న దాని కన్నా, ప్రియుడిని నక్సలైట్లు పట్టుకున్న దానిమీదే ఆమెకు బాధ ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తుంది.

అప్పటి వరకు, వార్తల్లో మరియు పోలీసు అధికారులు వెల్లడించిన విషయాల్లో ఎక్కడా కూడా ఓబులేసు ఉన్న విషయం బయటి ప్రపంచానికి తెలియదు. పోలీసు ఉన్నతాధికారుల అనుమతి లేకుండానే ఇన్స్పెక్టర్ మరియు మిగతా పోలీసులు నల్లమల అడవులకు వెళ్లినట్టు తెలిసింది.

1. తెలుగు మీడియా మొత్తం ఓబులేసు మీద ఫోకస్ పెట్టారు.
2. అసలు ఈ ఓబులేసు ఎవ్వడు?
3. అతనికి పోలీసులకు ఏమిటి సంబంధం?
4. ఇన్నాళ్లు ఓబులేసు పోలీసు స్టేషన్ లో ఎందుకు వున్నాడు?
5. ఎందుకు దీర్ఘకాలంగా బందించబడ్డాడు?

6. మీనా ఓబులేసు గురించి అతిగా ఎందుకు మాట్లాడుతుంది?

TV చానళ్ల వారు భారీ స్థాయిలో వార్తలు మరియు వాటి కథనాలు ప్రసారం చేస్తున్నాయి.

(18)

నల్లమల అడవుల్లో నక్సలైట్లు

తెలుగు రాష్ట్రాల్లో విప్లవ గాలులు బాగా వీస్తున్న సమయం. నక్సలైట్లు పోలీసుల వారి యొక్క వ్యక్తిగత వివరాలు తెలుసుకున్నారు. అదే సమయంలో ఓబులేసు గురించి కూడా తెలుసుకున్నారు. ఓబులేసు చెప్పిన దాని ప్రకారం, అక్కడ సమీపంలోని... అంటే నల్లమల అడవుల్లో ప్రస్తుత నక్సలైట్ల స్థావరం సమీపములోని గ్రామానికి చెందిన ఒక పెద్ద మనిషి కొడుకే ఓబులేసు. ఈ విషయం తెలుసుకున్న నక్సలైట్లు వారి జాడ బయటకు వస్తుందేమో అనే ఉద్దేశంతో మరియు పక్క గ్రామ ప్రజలకు ఓబులేసు నక్సలైట్ల అదుపులో వున్న విషయం తెలియకోడదనే ఉద్దేశంతో రాత్రికి రాత్రే మకాం మార్చేశారు.

(19)

నల్లమల అడవుల్లో రౌడీలు

అగ్నికి వాయువు తోడైనట్టు, రౌడీలు కూడా నల్లమల అడవులకు వచ్చారు. వాళ్ళు ప్రతి గిరిజన తండాను జల్లెడ పడుతున్నారు. పోలీసులు మరియు ఓబులేసు నక్సలైట్ల ఆధీనంలో వున్నారని తెలుసుకున్నారు. రాష్ట్ర పోలీసు బెటాలియన్ నల్లమల అడవుల్లోకి రాకముందే, అదును చూసి దెబ్బకొట్టి నల్లమల అడవుల్లో ఓబులేసును పట్టుకోవాలనేది రౌడీల ప్లాన్.

(20)

నల్లమల అడవుల్లో గిరిజనులు

నల్లమల అడవుల్లోని నక్సలైట్లకు గిరిజనులు భోజనం సరఫరా చేస్తుంటారు. నక్సలైట్లు ఓబులేసు గురించి మాట్లాడుతుండగా భోజనం తీకుకొచ్చిన ఒక గిరిజనుడు వింటాడు. వినటమే కాకుండా ఓబులేసును చూశాడు కూడా. ఈవిషయం గిరిజన యువకుడు గ్రామ పెద్దలకు చెప్పాడు. గ్రామ పెద్దలు నల్లమల అడవుల్లో నక్సలైట్ల కోసం వెదకడం మొదలు పెట్టారు.

ఓబులేసు కు గిరిజనులు ఒకరి కొకరు ఇబ్బందుల్లో వున్నప్పుడు లొకేషన్ గురించి చెప్పడానికి వాళ్ళు ఈలలు వేసుకుంటారు. ఓబులేసు ను గిరిజనులు నల్లమల అడవుల్లో వెదుక్కొంటూ ఈలలు వేస్తూ పోతున్నారు... దానికి ఓబులేసు కూడా స్పందిస్తాడు . వీరిద్దరి ఈల శబ్దం తో నల్లమల మారు మోగుతుంది.

చివరకు గిరిజనులు నక్సలైట్ల కు సమీప దూరంలో ఉండి, వారి దగ్గరకు రాయబారం పంపినారు. నక్సలైట్లు ఓబులేసును విడిచి వేయడానికి ఒప్పుకొని, గిరిజనులకు అప్పగించారు. ఆ రోజ రాత్రి గిరిజనులు పండుగ చేసుకున్నారు.

(21)

నల్లమల అడవుల్లో ఫైరింగ్

రౌడీలు నక్సలైట్లను సమీపించి ఫైరింగ్ మొదలు పెట్టారు. నక్సలైట్ల కు అర్థం అయ్యింది, వచ్చిన వాళ్ళు పోలీసులు కాదని. కొంతసేపటికి కాల్పులు ఆపి నక్సలైట్ల లో ఇద్దరిని బందించి తీసుకెళ్లారు. నక్సలైట్లు చెప్పిన దాని ప్రకారం ఓబులేసు నక్సలైట్ల ఆదీనంలో లేరని, సమీపంలోని గిరిజన గ్రామంలో వున్నారని తెలిసింది.

వెంటనే రౌడీలు నక్సలైట్లను వెంట బెట్టుకొని సమీప గ్రామం మీద దాడి చేసి ఓబులేసును పట్టుకోవాలని నిర్ణయించుకున్నారు. పగలు అయితే కష్టమని రాత్రి దాడి చేయడానికి నిర్ణయిచుకొని గ్రామం మీద దాడి చేసి ప్రతి గృహాన్ని వెదికారు. ఓబులేసు రౌడీలతో పోరాడి వారందరిని చితకబాదాడు. చివరకు రౌడీలు అక్కడినుంచి పారిపోయారు.

ఓబులేసు చిన్న తనం నుంచే వ్యూహాలు పన్నడంలో దిట్ట. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ భద్రతా బలగాలు అత్యాధునిక సాంకేతిక సహాయంతో నల్లమల అడవులను జల్లెడ పట్టారు. నక్సలైట్ల మీద కాల్పులు మొదలు పెట్టారు.

నక్సలైట్లకు పోలీసులకు హోరా హోరి యుద్ధం జరుగుతుంది. పోలీసువాళ్లు నక్సలైట్లను నల్లమల అడవులలో జింకలను వేటాడి నట్లు వేటాడుతున్నారు. అడవులు ప్రతి ధ్వనిస్తుంది.



ఈ సమయంలో పోలీసులను రక్షించే బాధ్యత ఓబులేసు తీసుకొని, పోలీసులను వెంబడి తీసుకొని మరికొంత మంది నక్సలైట్లతో అక్కడి నుంచి పారిపోయాడు. ఓబులేసుకు నల్లమడ అడవుల్లోని ఆ ప్రాంతం అంతా కొట్టిన పిండి.

చివరకు నక్సలైట్లు ఓబులేసు గ్రామంలో తల దాచుకున్నారు, ఆ గ్రామంలోని గిరిజనులను అడ్డుపెట్టుకొని, ముందుకు వస్తే వారి అదుపులో వున్న పోలీసులను చంపుతామాని బెదిరించారు. గ్రామం వెలుపల పోలీసులు ఆగిపోయారు. గ్రామం వెలుపల నుంచి రాయబారం మొదలుపెట్టారు.

(22)

నక్సలైట్ల డిమాండులు

ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రి జైలు లో వున్న ముగ్గురు నక్సలైట్ల నాయకులను విడిపించాలని కోరారు. ఈ డిమాండ్ విన్న ఓబులేసు పోలీసులతో మాట్లాడి, నక్సలైట్ల నాయకుల విడుదలతో పాటు ఓబులేసు మీద ఉన్న స్కూటర్ దొంగతనం కేసు భే షరుతుగా రద్దు చేయాలనీ, ఈ మొత్తానికి కారణమయిన స్కూటర్ ను ఓబులేసు కు ప్రభుత్వ లాంఛనాలతో స్వాధీన పరచాలని ప్రభుత్వానికి నక్సలైట్లకు మధ్య రాయబారం నడుపుతున్న వారి ముందు ఈ డిమాండ్లు పెట్టారు.

ప్రభుత్వం నక్సలైట్ల నాయకులను విడిపించడానికి సమ్మతించింది, ఓబులేసు మీద కేసు రద్దు చేయడానికి కూడా సమ్మతించినది. స్కూటర్ ను ఓబుకేసుకు ఇచ్చే హక్కు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఆ స్కూటర్ యజమాని రాము, అది ప్రస్తుతానికి భారత రైల్వే ప్రాపెర్టీ. స్కూటర్ దొంగతనం భారత రైల్వే ఆధీనంలో ఉన్నప్పుడు జరిగినది.

రాష్ట్ర ప్రభుత్వానికి ఏమి చేయాలో అర్థం కావడం లేదు. ఇన్స్పెక్టర్ కూతురు మీనా నిరవధిక నిరాహార దీక్ష మొదలు పెట్టింది. ఓబులేసును ప్రేమిస్తున్నాను అని, ఓబులేసును మరియు ఆమె తండ్రిని మిగతా పోలీసులను విడిచి పెట్టాలని నెల్లూరు పోలీసు స్టేషన్ ఎదుట టెంట్ వేసుకుంది.

మీనా స్నేహితులు భారీ స్థాయిలో టిక్ టాక్, ఇంస్టాగ్రామ్ లో, యూట్యూబ్ రీల్స్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

(23)

పోసాని ప్రవేశం

ఈ సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం పోసాని ని ప్రత్యేక ప్రభుత్వ అధికారిగా నియమిస్తున్నామని అధికారిక ప్రకటన వెలువడింది. పోసాని నెల్లూరు పోలీసు స్టేషన్ వద్దకు వచ్చి పాడు పడిపోయిన స్కూటర్ ను పరిశీలిస్తాడు.

పోసాని స్కూటర్ యజమాని కోసం ఆరా తీయగా, రాము అప్పటికే ఉద్యోగం నిమిత్తం అమెరికాకు వెళ్లిపోయాడు. రాము వివరాల కోసం, స్థానికంగా నివాసం ఉండే అతని తండ్రికి ఫోన్ చేసి వివరాలు తీసుకొని రాము ను టచ్ లోకి తీసుకున్నాడు పోసాని.

పోలీసులు ఎక్కువ సమయం తీసుకోవడంతో... నక్సలైట్లు 48 గంటల గడువు విధించారు. వెంటనే పోలీసులలో వత్తిడి పెరిగింది.

నిరాహార దీక్ష చేస్తున్న మీనా దగ్గరకు పోసాని పరామర్శకు ఒక రోజు సాయంత్రం చీకటి పాడిన తరువాత తూతూమంత్రంగా కలసి వెళదామని వచ్చాడు. వాస్తవాలను వక్రీకరించి మీనాకు చెప్పేందుకు పోసాని ప్రయత్నించాడు.



పోసాని ని చూసిన మరుక్షణం అక్కడ వున్న మీనా మద్దతుదారులు, తిక్కరేగి పోసాని ని చుట్టుముట్టి, సమీపంలో వున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కరెంటు ఆపి, ఎక్కడ కొట్టకూడదో అక్కడ మహిళలు కొట్టారు. ఆ ప్రాంతంలో చిమ్మ చీకటి ఆవహించడంతో ఎవరు పోసాని మీద దాడి చేశారో ఎవరికీ తెలియదు. చావు బ్రతుకుల మధ్య పోసాని తోక ముడిచి పారిపోయాడు.

పరిస్థితి చేయి జారి పోతుంది అన్న సంగతి తెలుసుకున్న పోసాని ఎలాగయినా త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని నిశ్చయించుకున్నాడు. పోసాని మీద జరిగిన దాడి పోసాని ఎవ్వరికి వెల్లడించలేదు. ఆ సమయంలో కరెంటు తీయడంతో పోసాని పరువు కోసం నన్నెవరూ కొట్టలేదు అని బుకాయించాడు.

పోసాని రాము సహకారం తీసుకొని, రైల్వే లో కేసు విరమింప చేసి, స్కూటర్ ను ఓబులేసుకు రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్ సిద్ధం చేశారు. చివరకు జైలులో వున్న నక్సలైట్ల నాయకులు మరియు స్కూటర్ తీసుకొని పోలీసు ఉన్నధికారులు, స్పెషల్ అధికారి అయిన పోసాని తో పాటు మీనా కూడా నల్లమల అడవులకు వెళ్లారు.

(24)

నల్లమల అడవులకు మీనా

మీనా నల్లమల అడవులకు వెళుతూ, ఓబులేసు తనకు ఇష్టంతో బహుమతిగా ఇచ్చిన టెడ్డీ బేర్ బొమ్మను తీసుకొని నల్లమల అడవులకు వెళ్ళింది. నల్లమల అడవుల్లో నక్సలైట్లు మరియు కిడ్నాప్ అయిన పోలీసుల మార్పిడి జరిగింది.

మీనా నల్లమల అడవులకు రావడం, తనతో బొమ్మ తీసుకరావడం చూసి ఓబులేసు సంతోషించాడు. మీనా నాన్నను వదిలేయడంతో ఇన్స్పెక్టర్ చాలా ఆనందముగా ఉన్నారు. గిరిజన గూడెంలో ఇన్స్పెక్టర్ బందీగా ఉన్న సమయంలో ఓబులేసు తల్లి తండ్రులు ఇన్స్పెక్టర్ ని చాలా ప్రేమగా చూసుకున్నారు.

ఒకానొక సమయంలో ఇన్స్పెక్టర్ ఓబులేసు తో మాట్లాడుతూ నీకు అండగా ఇంత పెద్ద కుటుంబం ఉంటే నీవు ఎందుకు మా పోలీసు స్టేషన్ లో మగ్గుతున్నావు అని అడగడంతో ఓబులేసు అసలు నిజం చెప్పాడు.

(25)

సున్నం శీను

సున్నం శీను ఓబులేసు వుండే గిరిజన గ్రామమైన రామాపురం ప్రాంతంలో మైనింగ్ బ్లాస్టింగ్ చేస్తుంటారు. ఉన్నతి శ్రేణి గ్రేడ్ సున్నం గిరిజన గ్రామం అయిన రామాపురం సరిహద్దులో వున్నదని శాస్త్రవేత్తలు సర్వే చేసి చెప్పారు. ఇది మేలు రకమైన, శ్రేష్ఠమైన సున్నం అత్యంత విలువ కలిగి ఉండడంతో సున్నం శీను కు ఆశ పెరిగింది.

మైనింగ్ కు అడ్డుగా వున్న ఓబులేసు గ్రామమైన రామాపురం గ్రామ దేవత గుడిని రాత్రికి రాత్రే ధ్వసం చేశారు. అతి కిరాతకంగా సున్నం శీను మనుషులు ప్రవర్తించారు.

(26)

గ్రామ దేవత

ప్రాచీన మానవుడు సంచార జీవితమునకు స్వస్తి పలికి గ్రామాలు నిర్మించుకొని మాత్రు దేవతారాధన గ్రామదేవత ఆరాధనగా రూపకల్పన చేసుకున్నాడు. గ్రామ దేవత ఆరాధన మన సంస్కృతిలో ఒక భాగం. అది అనాదిగా వస్తున్న ఆచారం. గ్రామ దేవతలు ద్రావిడ సంస్కృతికి చెందినవి. గ్రామాల్లో జరిగే మంచి చెడులకు గ్రామ దేవతయే కారణమని ప్రజలకు నమ్మకం.

రామాపురం గ్రామంలో ఒక గ్రామదేవత గుడి వుండేది. అక్కడ ప్రతి రోజూ చాలా గొర్రెలను వేటపోతులను వధించి గ్రామ దేవతకు బలి ఇస్తుంటారు నల్లమల అడవుల్లోని గిరిజనులు.

గ్రామంలో గ్రామదేవత విగ్రహం శ్రీకృష్ణ దేవరాయలు ప్రతిష్టించారని విశ్వసిస్తారు. విగ్రహ ప్రతిష్ట సమయంలో గ్రామ దేవత విగ్రహం క్రింద, వివిధ లోహాలతో కూడిన ప్రత్యేక యంత్రాన్ని తయారుచేయించి ఒక రాత్రంతా మంత్రం పఠించి స్వయానా శ్రీకృష్ణ దేవరాయలు గ్రామ దేవత విగ్రహం క్రింద ప్రతిష్టించారు అనేది పల్నాడు చరిత్రలో లిఖించబడి వుంది.

(27)

యంత్రం

ఇదొక విశిష్టమైన యంత్రం. ఇందులో బిందు, త్రికోణ, వలయ రేఖ, దళాల వంటి చిహ్నాలు వుంటాయి. అవి ఈ బ్రహ్మాండం యొక్క సృష్టి, స్థితి, లయలకు ప్రతీకలు. అది ఒక సామాన్యమైన యంత్రం కాదు. అది చరాచర జగత్తుకు ప్రతీక. విశ్వమానవాళికి ప్రతీక.

ఆ యంత్రం ను తన అనుచరుల ద్వారా దేవస్థానాన్ని కూల్చిన సమయంలో సున్నం శీను దక్కించుకున్నాడు. సున్నం శీను ఆ యంత్రం ను లండన్ లో వున్న ప్రముఖ మ్యూజియం తో బేరం కుదుర్చుకున్నాడు. అత్యంత విలువైన యంత్రం స్మగుల్ చేసి వందల కోట్లు సంపాదించుకొనే ఆశతో, చీరాల లో వున్న తన అనుచరుల ద్వారా ఓడరేవుకు పంపాడు.

అప్పుడు సున్నం శీను అనుచరులను పోలీసులు వెంబడించడంతో వాళ్ళు ఆ యంత్రాన్ని చీరాల రైల్వే స్టేషన్ లో స్కూటర్ ట్యాంకు లో పెట్టడం ఓబులేసు చూశాడు. సున్నం శీను మనుషులు అక్కడే ప్లాట్ ఫారం మీద నిద్ర పోతున్న ఓబులేసు ను చూడలేదు, వాళ్ళ బాగా హడావుడిగా ఉన్నారు.

ఇంటిని వదిలి పారిపోయి వచ్చిన దిగులు, దుఃఖం ఓబులేసులో ఒక్క సారి పోయాయి. ఆ యంత్రం ఓబులేసు గ్రామానికి చెందినది కావడంతో ఎలాగయినా యంత్రాన్ని చేజిక్కించు కోవాలని అనుకున్నాడు. ఓబులేసు గిరిజన తండాకు తీకుకెళ్లాలని నిర్ణయం తీసుకొని రైల్వే ప్లాట్ ఫారం మీద నుంచి ఒక్క కుదుటున రైలు లోకి జంప్ చేశాడు.

దేముడి ఆశీర్వచనం తో రైలులో భరణి పరిచయం అవ్వడం, భరణి దొంగ కావడంతో, ఆగి ఉన్న రైలు బోగి డోర్ తెరవడంతో, స్కూటర్ ను దొంగిలిద్దామని ఓబులేసు భరణికి సూచించడంతో, భరణి సరే అని తల ఊపి స్కూటర్ ను దొంగిలించడం చక చకా జరిగిపోయింది.

తమిళనాడు పోలీసులు వెంబడించినప్పుడు భరణి కేకలు వేస్తూ ఓబులేసును కూడా పారిపొమ్మన్నాడు. కానీ ఓబులేసు పారిపోలేదు, ఎందుకంటే, స్కూటర్ లొ ఉన్న యంత్రం స్వాధీనం చేసుకోవాలనేది ఓబులేసు ఆశయం.

పోలీసులు స్కూటర్ ను ఓబులేసు ను నెల్లూరు పోలీసు స్టేషన్ కు చేర్చడం వలన... ఎప్పుడూ ఓబులేసు స్కూటర్ మీద ఒక కన్ను వేసి ఉంచాడు. ఈ యంత్రం కోసం ఎంత కాలమైన స్టేషన్ లో ఊచలు లెక్కపెట్టడానికి సిద్ధ పడ్డాడు.

మీనాతో ప్రేమ కధ నడుపుతున్న సమయంలో పోలీసు స్టేషన్ ముందుగా బొమ్మలు అమ్ముకునున్న బండి దగ్గర నుంచి ఒక టెడ్డి బేర్ బొమ్మను కొని మీనా కు బహుమతిగా ఇచ్చాడు ఓబులేసు. ఆ బొమ్మలో

స్కూటర్ ట్యాంకు లో నుంచి తీసిన యంత్రం ను ఆ బొమ్మలో అమర్చి ఇవ్వడం జరిగింది. మీనా పోలీసు అధికారి కావడంతో, వారి ఇంట్లో ఉంటే భద్రంగా ఉంటది అనేది ఓబులేసు ప్రణాళిక.

బొమ్మను తీసుకొని మీనా నల్లమల అడవుల్లోకి ఓబులేసు గ్రామానికి రావడం చూసిన ఓబులేసుకు చాలా ఆనందం వేసింది. నక్సలైట్ల మరియు పోలీసుల సమక్షంలో మీనా నుంచి ఆ బొమ్మను తీసుకొని, ఆ బొమ్మలో నుంచి యంత్రాన్ని తీసి గిరిజన గ్రామ ప్రజలకు ఓబులేసు చూపించాడు.

ఆ గిరిజన గ్రామ ప్రజలకు ఆనందం వేసింది. ఆ మరునాడు మంచి రోజ కావడంతో గ్రామ దేవత మరియు యంత్రం ను పునఃప్రతిష్ట చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి మీనాను మరియు ఇన్సపెక్టర్ ను ఆ రాత్రికి గిరిజన గ్రామంలోనే ఉండమని గ్రామ పెద్దలు మరియు ఓబులేసు తల్లీ తండ్రులు కోరడంతో ఆ రాత్రి వారు అక్కడే ఉన్నారు.

(28)

నరబలి

పునఃప్రతిష్టకు గ్రామదేవత అనుగ్రహం పొందుటకు, విజయమును పొందుటకు, యాగ ఫలమునకు నరబలి ఇవ్వడం ఒక మూడ నమ్మకం. గ్రామ ప్రజలు నరబలి బదులుగా జంతు బలి ఇవ్వడానికి ఏర్పాట్లు చేశారు.

ఆశ్చర్యంగా పునఃప్రతిష్ట రోజ వేకువ జామున సున్నం శీను తన రౌడీల సైన్యంతో రామాపురం గ్రామం మీద దాడి చేశారు. ఓబులేసు మరియు సున్నం శీను నేరుగా తలపడ్డారు. సున్నం శీను అనుచరులు ఓబులేసు మరియు రామాపురం గ్రామస్తుల చేతిలో దెబ్బలు తిని ప్రాణభయంతో అక్కడి నుంచి పారిపోయారు. సున్నం శీను దిక్కులేని పరిస్థితిలో ఓబులేసుకు ఒంటరిగా దొరికి పోయాడు.

సున్నం శీనుకు స్నానం చేయించారు. పసుపు కుంకుమలు సున్నం సీను ముఖానికి అద్దారు. ఎఱ్ఱని వస్త్రాలను తొడిగి, ఎఱ్ఱని పూలదండలతో సున్నం శీను ని అలంకరించారు. మంచి పిండి వంటలు తినిపించారు.

వధ్యశిల వద్దకు నడిపించుకొని వచ్చి గ్రామదేవత అభిముఖంగా నిలబెట్టారు. ఓబులేసు మనస్సులోనే గ్రామ దేవతకు ప్రణామం చేశాడు. సున్నం శీను ని ఓబులేసు వధించి గ్రామదేవతకు నరబలి ఇచ్చారు. సున్నం శీను తలను బంతి చేసి గ్రామస్తులు ఆడుకున్నారు.

మీనాతో ఓబులేసుకు పెళ్ళి అవుతుంది.